## ఆశ —

ఆశపుట్టింది
      చిగురు పెట్టింది
పూలు పూసింది
      పిందె లేసింది
పంటపండే రోజు లొస్తాయి.
హాయిగ ఉండేరోజు లొస్తాయి.

ఆశతో నాదిగులు
      మాసి పోయింది
ఆశతో నా కమా
      వాళ్ళ పోయింది
ఆశపండే రోజు లొస్తాయి
      హాయిగ ఉండే రోజు లొస్తాయి

—

## హితవు —

లేనిపోని ఊహాలేల
కానివారు కోరనేల
ఆశలేక ఉన్న దాని
అనుభవిస్తుందామురా !
      గొప్పవా డనిపించుకొన, నీ
      చెప్పుగూ తలబెట్టబోకుర
      గొప్పవారి బ్రతుకు కదెప్పుడు
      నిప్పుతోటి ఆటరా !
న్యాయవృత్తిని చేసుకుంటూ
హాయిగా బ్రతక వాలరా !
యేమియెరుగని పేదజనముల
నోరుకొట్టరాదురా !

—



## బూటకం —

రంగు రంగు బట్టలేసి
హంగు చేస్తున్నావురా !
లోకమంతా నీవు పెట్టి
మూకలని తలుస్తావురా !

      అడుగుచున్న పాల కెప్పుడు
      హాని కలుగ వోదురా !
      పొంగి పొర్లి పైకి లేస్తే
      పొయ్యిపా లౌతాయిరా !

పదవికుర్చీలోన కాళ్లు
బార జాపు కుంటావు
కిమ్మలంతా చుట్టు చేరి
సేవచేయా లంటావు.

      కాయ కష్టం చేసుకుంటూ
      హాయిగా జీవించెదు !
      వారికేదో తిండిపోలా
      దారి చూపుత నంటావు.

ఊరి ఆపో పెద్దనాదిరి
వీరి తిండను మేపులు
కూడు గుడ్డలేక మనుషులు
కుక్కి చస్తున్నప్పుడు.

నీతి నొరుగని వట్టి తిండి
పోతులెందుకు చెప్పరా !
వారె వహ్వా ! ఏమిస్వాముల
వారు దొరికినారురా !

మౌనమంటూ గిప్పనమంటూ
మాటలాడ బోరురా !
తిండిమాత్రం రెండు పూట
లుండి తీర వలెనురా !

స్త్రీలతో సహవాసముంటే
మాయలో బడిపోతారంటావు.
సృష్టిచేసినవాడి దత్త
మట్టి బుట్ట కాదురా !

ఒకరి కొకరు తోడునీడై
సుఖముగా బ్రతకాలిరా !
పళ్లువంచి పాటుపడి, బ్రతు
కొక్క బువ్వ వలెనురా !

దేవు డెదో కొండగుహలో
దూరి దాక్కొలేదురా !
ముందు వెనుకలు చూడ కెందుకు
చిందు వేస్తున్నావురా !



పారిపోయ్యే వానికేమి
దారి కనబడు తుందిరా !
ఆగి చూడు బాట అద్దం
లాగ కనబడు తుందిరా !

దేవుడు లేనట్టి దొకచే
దో, చూపి మాట్లాడరా !
ప్రక్కనుండే నవ్వుతూ నీ
పరిహసిస్తుంటాడురా !

దేవు డెప్పుడు ఉన్నదానిని
పాడుచేయ మనడురా !
మంచిచెడ్డ బాగుగా, యో
చించి బాట మెలగాలిరా !

ఎద్దు వంటి దేహముంటే
ఏమిలాభ ముందిరా !
బుద్ధి సూక్ష్మతుంటే, మర్మ
మెద్దొ సులువుగ దొరుకురా !

అన్నదల్లా, విన్నదల్లా
ఆచరించ రాదురా !
ఒంటిగా కాసేపు యోచన
ఉండే దిక్కే లేదురా !

ఏమిచేయలేక వ్రాసిన
వెఱ్ఱిపాటిది కాదురా !
వేదమంతా వెతికి వెతికి
ఏరికట్టిన మూటరా !

—

## కోరిక —

వొద్దురా ! నా కొద్దురా !
పేరొద్దురా ! ప్రీతి వొద్దురా !
ఉన్న నాలుగు రోజులుండి
తిన్నగా పోతానురా !
    చెట్టుమీద, పుట్టమీద
    పూవుమీద, పిందెమీద
    ఆకుమీద నాలు సీతా
    కోకపలె నుంటానురా
ఎవరినో ; నే నిపటి కొచ్చిన
    వేళకో ; నా కేలరా ;
వచ్చినందుకు కాలమొక్క
    జుచ్చి నే పోతానురా !

## భావలత —

మంచి మాటను మరచిపోకుము
కొంచెమాలో చించి చేయుము
మంచివాడి కుర్రవాడని
పించుకోవోయి ! తమ్ముడు !
    పూర్వమెప్పుడో ! వీరు లెవరో !
    పుద్ధిలోక ప్రసిద్ధి గనిరని
    చెప్పి మీసం త్రిప్పుకోటం
    చిన్న తనమోయ్ ! తమ్ముడు !
పారుతున్నది వేడిరక్తం !
వీరుడవు నీవ ! ధీరు డవునీవ !
నీతికోసం, జాతికోసం
నిలబడాలోయ్ ! తమ్ముడు !

—



## నిన్ను జేరుతానులే —

నన్ను పొడుచేసితేను, నీ
కున్న లాభమేమిరా
నిన్న మొన్న నేకదా, నా
కన్నులను విప్పానురా
    మంచివేవో ; చెడ్డవేవో !
    యెంచి చూస్తున్నానురా !
    మంచివానిని నంచిలో నే
    నుంచ దలుచున్నానురా !
యింతకంత భయములేక
కంచు మ్రోగినట్టుగా
మంచిదానిని ధాటిగా, గ్లా
నించి పాడుతానురా
    చెట్టులన్నీ పుట్టలన్నీ
    కొట్టి సాపు చేతారా
    సాగుచేసి, పైరుపెట్టి
    ఆగి కూర్చున్నానురా !
పాలు పంచదార తెచ్చి
పాయసము చేతానురా !
జాలిలేదా విసము దాని
లోన పోయ బోకురా
    కాలుతీస్తే, వేలుకీ, మరి
    వేలుతీస్తే కాలుకీ,
    చాల ఘోరమైన తీ
    బంధాలు వేస్తున్నావురా !
ఎన్ని ఎత్తు లేసినా
నన్ను మిదేయ లేవులే !
ఉన్న నాలుగు రోజు లుండి
నిన్ను చేరు తానులే !

## పల్లెటూరు ——

పల్లెటూరి జీవనమే
బలే హాయిరా

తెల్ల వారంగానె
పుల్లనీళ్ళ బువ్వతాగ్గి
పల్లల కమ్మెక్కమంటె
పెళ్ళబుట్ట నెత్తినెట్టి
పొలములలో తిరుగుతుండే || పల్లె ||

ఎర్రని ఎండలోన
బత్తెల మక్లేసుకుంటు
"ఆత్త! దున్న కదలర" నే
కుఱ్ఱవాని నడిగిచూడు || పల్లె ||

తొలిజాము కాడలేచి
తోటలోని మళ్ళకంతా
తోడినీరు పోయుచుండే
తోటమాలి నడిగిచూడు || పల్లె ||

గొంగడి భుజాన కప్పి
కొంకికఱ్ఱ చేతబట్టి
గొఱ్ఱెమంద లల్లకాసే
గొల్లవాని నడిగిచూడు || పల్లె ||

పచ్చని చేనుగుండ
వచ్చేటి పైరుగాలిలో
నిశ్చింతగ కూర్చుండే
స్వేచ్ఛా జీవనమేరా || పల్లె ||



ఒంటరిగ రాతిరెల్ల
పంటకాలువల పారు
తుంటయొ నిలుచుంటయొ——
వెంట వెంట తిరిగిచూడు || పల్లె ||

ప్రొద్దు కూకిందాక
పొలముల్ లో పనిచేసి
గడ్డిమో పెత్తుకుని
గొడ్లను మళ్ళేసుకుంటూ

చల్లగాలి వీస్తుంటే
మెల్లగాను యిల్లు జేరే || పల్లె ||

వేడన్నం గోంగూర
వెన్న పూస కలుపుకొని
జున్నపాలు పోసుకుని
"జుర్రు జుర్రు జుర్రు" మనే || పల్లె ||

పండు వెన్నెలలోన
పాతరపై పక్కేసి
పండుకుంటేనే, ఇక
వొళ్ళందమెల్ల మరపౌను || పల్లె ||

—

## అధికారి —

అందరిమీద — తాను
అధారిటీ చెలాయించే
అధికారొకడున్నాడో ? లేడో
  ప్రపంచాని
కధికారున్నాడో ? లేడో ?

ఉంటే - ఈ ఘోరాలేంటి
పోటీతో నొకరి నొకరు
తోసేస్తూ, తొక్కేస్తూ
పందెపు గుఱ్ఱాలులాగ
పరుగెత్తుతున్నారు

ముందువెనుక లసలు చూడరు
ఈ పరుగు లెందులకో విచారింపరు.

పడిపోకుండా — ఐంచి
పగ్గాలు బిగబట్టి
నడిపేటి వాడొక డున్నాడో ? లేడో ?
అధికారున్నాడో ? లేడో ?

—



## దేవుడు —

ఉన్నాడో ? లేడో
  దేవు డున్నాడో ? లేడో
నీవు—, ఊహించ నేలరా !
ఉన్న మూణ్ణాళ్ళిచట
తిన్నగ బ్రతకాలిరా !

ఉన్నాడంటూ కొందరు
లేడు లేడని కొందరు
తన్నుకుంటూ ఇతరుల
తగలేసుకుంటారు ॥ ఉ ॥

ఉన్నాడంటే చూపమన్నామంటే చాలు
లేడంటే కారణమదేటంటేనే చాలు
ఉన్నాడు లేడు నేటి
ఉభయులు గప్ చిపండి ॥ ఉ ॥

ఉన్నాడంటూ — శాసి
స్తున్నాడంటూ - మనదే
మున్నాదంటూ - యిచట
అన్నిటికి అతడే
ఆధారమని - చేత
మున్న శక్తి కాస్త
మున్న చేసుకోలేం. ॥ ఉ ॥

కనదగిన వెన్నో మన కన్నుల కగపడుతున్నై
వినదగిన వెన్నో మన వీనుల కినబడుతున్నై
తినదగిన వెన్నో మన చాపున కనబడుతున్నై

కని విని, తిని, హాయిగాను
మనలేక, సుఖము గనలేక

పనిలేని వాదనలతో
పాతై పోవంగ నేల || ఉ ||
దేవుడు——

ఉన్నాడా ! లేడా ! కాని
ఉన్నారు - మానవులు
ఉన్నారు - తల్లిదండ్రులు
ఉన్నారు – ఆలుబిడ్డ
ఉన్నారు – అన్నదమ్ము
ఉన్నవారి నెల్ల వదలి
మన్ను బొమ్మ కొలువనేల || ఉ ||

దేవుడు——
ఉన్నాడా ? లేడా ? కాని
ఉన్నాయి, వృక్షజాతు
ఉన్నాయి, పశుజాతు
ఉన్నాయి ; నదులు పారు
తున్నాయి - పంటభూము
ఉన్నాయి - పూలుపూయు
చున్నాయి——
కన్నుల కరువుదీర
కాంచి సుఖ మందలేక || ఉ ||

ఉన్నది ఆకాశము - ఎదు
టున్నది - అందుది చూస్తూ
ఉన్నయి తారలు, ప్రవహి
స్తున్నది పున్నమి వెన్నెల.
యిన్నిగాంచి సంతోషపు
తన్మయత్వ మందలేక - || ఉ ||

అందమైన దీజగము
సుందరు లీ మానవులు
అందరమును కలిసి - హాయిగ
ఉందా మనుకొని మనవలె. || ఉ ||



# కూలి ——

మాలదొరల ఫేక్టరీలో
కూలి దొరికింది
కండలు కరిగేటట్లు, కాయ
కష్టం చేశాడు.

ఇంజను కొడాడు, - దూది
పింజను తీశాడు
బట్టలు నేశాడు, పెట్టెలు
పెట్టెలు ఎగుమతి చేశాడు.

అరణాలు - రోజుకి కూలి
అన్నానికి సరిపోయింది
ఊరిబయట గుడిశలోన, కా
పురముంటుండేవాడు,
దేవుడు యిచ్చిన, యవ్వనమంతా
దొరలకు ధారపోశాడు
వృద్ధాప్యంలో ఆదుక్కుతింటూ
వీధిని బడ్డాడు,
కట్టుకోను గుడ్డలేదు - గోచీ
పెట్టు కున్నాడు
కప్పుకోను దుప్పటి లేదు
నిప్పుదగ్గర పడుకున్నాడు
వంట్లో శక్తి క్షీణించింది
కంట్లో దృష్టి తగ్గింది
యింట్లో పిల్లల యేడుపు, చేసే
దేంటి కనబడలేదు,
భారతభూమిని, ఏడుకోట్ల జను
లీలాగె బ్రతుకు తున్నారు.
నాగరికత మన కొచ్చిందంటే
నవ్వొస్తుంది నాకు.

# ఆసుపత్రి —

ఆసుపత్రి మంచంలో
అనుకునే పడుకున్నా —
అంతా బాగానే ఉంది లోకంలో !

సూర్యుళ్ళు ఉదయింటారు
చుట్టూ తిరిగొస్తారు
చందమామను చూచి
చటుకున దాగుంటారు
॥ అంతా ॥

మోటారు చెక్కలాయి
మేఘాలు కమ్మినాయి
కాఫీహోటల్‌లోన
గ్రామఫోను పాడుతుంది
॥ అంతా ॥

ఆనందంగా ప్రజలు
అటూ - ఇటూ తిరుగుతారు
కష్టాలేంటో వారికి
జ్ఞాపకమేరావు —
॥ అంతా ॥

నేనున్నా ! లేకున్నా !
కాలేమీ ఆగకుండా
పరిగెత్తే ప్రపంచంలో
నేపుట్టినేల —
॥ అంతా ॥

( పుట్టినేల అని వ్రాతప్రతి ॥ సం ॥ )

—



# ప్రజారాజ్యం —

క్రూరుడైన రాజొకడుండెను
కోనసీమలోన
దయ దాక్షిణ్యం లేక ప్రజలను
దోచుచుండె సతతము.

కష్టార్జితము ప్రజలది తాను
దాచేస్తుండెను
ధనము కూడ పెరుగుతుంటమే, తన
మనమును కొనుచుంటుండెను

కడుపుకు తిండి కట్టను బట్ట
కరువై పోయెను
ప్రజలు మలమల మాడుచుండిరి
ప్రాణాల్ బిగపట్టి

సముద్ర తీర గ్రామములందు
చాలమంది ప్రజలు
చేపలుపట్టి-వాటిని అమ్మి
జీవిస్తుండేవారు

చేపలవాడు రామిగాడు
లోపల దయగల వాడు
జనుల కష్టములు వినికన్నీరు
జల జల రాల్చేవాడు.

ఒకనాడతడు సముద్రమందు
వల వేయంగానే
ఎంతో ఆశ్చర్యము కలిగెను, వల
ఎంతకు కదలదు బరువై

బహు కష్టంతో బయటకు లాగెను
బరువైన ఆ వలను
ఒకటే ఒకటి పెద్దచేపర
పట్టు బడెను వలను

'నరుడకు ! నరుడకు నరుడానన్ను
విడిచిపెట్టుమనెను.
విడువను విడువను నిన్ను అమ్మిన
కడుపు నిండుననెను !

కావలసిన ధనమిచ్చెదనీకు
కాపాడుము నన్ను నను
నమ్మను, నమ్మను, నమ్మను అనుచు
నమ్మను చివరకు అతడు !

దరదర పోయెను సముద్రమందు
చేపరాజు గెంతి !
బరువైన ముత్యాల మూటను
నరునకు తెచ్చిచ్చింది

ఇంటికి పోయి విప్పిచూసుకో
ఇంటిలోని దేంటో ?
అయిపోయిన నన్నొచ్చి అడిగితే
మళ్లీ ఇచ్చెదననెను.

ఇంటికి పోయి విప్పిచూచుకొని
పొంగి పోయెనతడు
పిండి పంటలతో భార్యాపిల్లలు
ఉండిరి హాయిగవారు.



రామిగాడి ముత్యాలమూటను
రాజభటులు గనిరి
రాజుకు చెప్పిరి రామిగాడి సిరి
రోజు రోజుకీ పెరిగింది !

రామిగ నీకీ ముత్యము లిచ్చిన
దేవుడెవరు రా చెప్పు !
తెచ్చి వాటిని నాముందుంచు
లేకుంటే నరికెదను !

రామిగాడికి ఏమితోచక
ఏడుస్తుంటికి పోయాడు
చేపరాజుకు చెప్ప వెళ్లెను
సముద్ర తీరమునకు

భయపడకోయి నరుడానీవు
బాధపడకు మోయి !
మళ్లీ ఒక్కమూటిచ్చెదను
రాజుకియ్య వెళ్లి

దారిలో దీన్ని విప్పిచూడకు
దర్బారులోనే సీదాగా——
రాజు ముందరే, మూటవిప్పు, నా
మాట మరువకనెను

రామిగాడిసిరి రాజదోచెనని
ప్రజలంతా అనిరి
'మంచి పనైందని' కుళ్లు వెధవలా,
రాజాశ్రితు లనిరి.

రా ! రా ! వేగం ! తే ! తే ! వేగం !
రాజాజ్ఞా పించె
కాళ్లముందరె మూటవిప్పెను
రామిగాడు వణకుచును.

బాబో ! బాబో ! బయటి కొచ్చెను
పాములు ! జెర్రెలు, తేళ్లు,
రాజును పట్టుకు కరచి చంపెను
ప్రజలందరు 'జే' యనగ !

రామిగాడు ఆ రాజును చంపెను
ప్రజల క్షేమం కోరి
జై ! జై ! అంటూ రామిగాడిని
రాజును చేసిరి ప్రజలు.

ప్రజల క్షేమం కోరని ప్రభువులు
నశించి పోయారు
ప్రజలక్షేమం కోరిన ప్రజలే
ప్రభువులు అవుతారు——

—



# ప్రబోధం !

సోదరులారా ఇక రండి !
మనమని
కందరు ఏకముకండి !

సంతుష్టుండా లనకండి
సోమరి పోతులు కాకండి
కర్మ వీరులై -
త్యాగ కారులై ——
జరయును మృతియున్
జనులకు లేవని
స్థిరముగ నమ్మండి
ధీరమూర్తులై నడవండి ॥ సోదరులారా ॥

మూన్నాళ్లన కండి
ఏలకో
ముచ్చట లనకండి
సర్వకాలమూ చిరంజీవియై
సంఘము నిలుచుంటుందండి ॥ సోదరులారా ॥

ఏదో రెన్నాళ్ళుండి పోదమిక
ఎందుకొచ్చిన గొడవనుకుంటే
పొరుగు వారలు పైకి పోతారు
అడుగున మనపని అధమమౌతుంది

కుయ్యో ! మొర్రో ! గోలపెట్టినా
కాసింతైనా లాభముండదిక ! ॥ సోదరులారా ॥

అంతము లేదండీ - సృష్టికి
ఆదియు లేదండీ !
ఎంతకాలమైనా జగమిటు
ఏకరీతియే నండి

సంతోషముతో, చావుపుట్టుకలు
సొంతముగా మన సొత్తులనుకొని

చింతమాత్రో మిసుమంతలేక, ని
రంతరము ధీమంతుల వలె
ఓ సోదరులారా ఇక లెండి !
మనపని
కందరు ఏకము కండి !

—



# భరతనారి !

లేవమ్మా ! భరతనారి
లేవమ్మా !
జాతి, గీతి నియమం
తాతలనాటివి - ఈ మాటలు
తలపోయక ఇక లేవమ్మా ! ॥ లేవమ్మా ॥

నూతికి ముక్కుకి చేతికి
ఖోతిలాగ బంగారం - తీసి
పారైవమ్మా - వాటి
పొలాలకు సాయమియ్యి ॥ లేవమ్మా ॥

ఆశలు, ఆనందాలు. ఆలోచన
లాశయాలు అందరి కుండాలె
సములై స్త్రీ పురుషులు
సముద్రాన్ని ఈదాలె ॥ లేవమ్మా ॥

తెరచాటున కూర్చుంటే,
తరమా మా మగవారికి - మన
భరత మాత సేవచేయ !
ధర నెవ్వరు దున్నునారు
మర లెవ్వరు త్రిప్పుతారు
ఆఫీసులలో కూర్చొని
ఆర్డరు లెవరేస్తారు : ॥ లేవమ్మా ॥

నీ బుద్ధి బలం
నీ చేతి కలం
వృధాగా పోనివ్వకు
మానవ జాతికి
మన మాధారం — మరువకు
మన గాంధీ సిద్ధాంతం
ప్రపంచంలో యుద్ధాంతం. ॥ లేవమ్మా ॥

## అల్లర్లు —

ఎందుకీ గోలుమాలు, మన
మందరం సోదరులం——
ఎవరో పెట్టిందీ భేదం
మీరు పోసేది స్వలాభం
మానిపోలేనే ఈ రోగం
మన కందరికి సౌభాగ్యం. ॥ ఎందుకీ ॥
అగ్గిపుల్ల కొట్టిన దొర
అగ్గిలో పారిపోయ
సిగ్గు పడ్డ పోషాస్త్రీ
చిక్కిందా మంటలోన ॥ ఎందుకీ ॥
దోచుకు పోయిన దొంగలు
దొరల్లాగ తిరుగుతారు
కాపలావాడు దొరికె
కానిస్టేబులు దెబ్బకు ॥ ఎందుకీ ॥
అమాయకుల ధననష్టం
మన సరఫరాలకు కష్టం
ప్రయోజనం లేనిది స్పష్టం
ఎందుకీ పని ముదరష్టం
మన మందరం భారతీయులం
అందరి ధర్మం హిందూధర్మం
శాంతి అహింసలు మూలమర్మం
కలిసి మెలిసి ఉందాం ! ఉందాం !
॥ ఎందుకీ ॥

మనతాతల నాటిది సహనం
మనమెక్కింది శాంతివాహనం
ఈ ద్వేషాలవ్వాలి నాశనం
కలసి మెలసి ఉండటం శాసనం ॥ ఎందుకీ ॥



## నీవులేకుంటే !

నీవు లేకుంటే బ్రతుకు
విసుగని పిస్తుంది
ఈ బాదర బందాలన్నీ తొలగి
పోవాలని పిస్తుంది

దిగులేస్తుంది — కడుపులోన
గుబగుబ మంటుంది
తలమీదెవరో
దబ దబ మని కొట్టినట్లుంది.
మనసంతా నీవై పే
పరుగెత్తు తుంది.

గడచి పోయే బ్రతుకు
జ్ఞాపకాని కొస్తుంది
గడియారం వైపు చూస్తే
ఎన్నాళ్లింకా ఎడబాటుందో
ఏడుపొస్తూ ఉంది.

మన సక్కడి కొస్తా నంటుంది
శరీరము ఇక్కడపడి ఉండాల్సివుంది.

—

# పోయిన 'వాచీ'ని తలచుకొని ....

'వాచీ' బాగుచేయు వారి చుట్టూ
తిరగ
లేని వాని కెందుకోయి మోజు !
వాచి పెట్టుకోను వయసులకే ఆశలు
దిన కరుండే నీకు దిక్కు సూరీ !

చదవలేదు మరల శాస్త్రాలు బడిలోన
తరముగాదు నేర్వ తన్ని నాను
లోన మర్మ మెరుగలేని వాచీపైని
ఎందుకాశ పట్టకుండు సూరీ !

పెద్ద పెద్ద వాళ్లు పెట్టారు ఫ్యాక్టరీల్
బుద్ధిలేని వారి బుఱ్ఱకొట్టి
వద్దు వాచీ, తెచ్చుకోబుద్ధి ఇకపైన
మిల్లు వీధి కెళ్ల వద్దు సూరీ !

నాది నాది యనెడి ఆశను విడనాడి
రాని దాని తలపు మానవోయి !
పోయినట్టి వాచీ పోలేదనుకుంటూ
హాయిగాను ఉండవోయి ! సూరీ !

—



# విశ్వం —

ఎన్నినాళ్లై జగము పుట్టెనో
ఎవ్వ రెరుగరు తమ్ముడు !
ఎంతమంది మనుషులొచ్చి
వెళ్లిపోయిరో తమ్ముడు !
ఆగకుండా ఏమిటో ఇది
సాగి పోతున్నాదిరా !
దీని సంగతి ఏమిటో, కూ
ర్చొని ఆలో చింతము !
అమావాస్యరాత్రి రావోయి
ఆరు బయటకి తమ్ముడు !
పరుపుమీద పడుకొని ఆటు
పైకి చూడరా తమ్ముడు !
తళతళ మెరిసేటి ఆ ర
తనాల ముక్కలు తమ్ముడు !
నీలిరంగు తివాసీపై
నెవ్వరతికిరో తమ్ముడు !
చచ్చిపోయిన పుణ్యాత్ములచటికి
చేరి రంటు తమ్ముడు !
హెచ్చుతగ్గులు వారికుండే
హోదాలంటూ తమ్ముడు !
అమ్మ చెప్పిన మాటలింకా
నమ్మ జాలం తమ్ముడు !
అవ్వికూడా సూర్యునంటి
అగ్గిముద్దలె తమ్ముడు !
కోటి కోటి మైళ్లదూరం
దాటి యున్నది తమ్ముడు
ధాటి కాగలేక ఎందరు
ఒడిసిపోరాం తమ్ముడు !

దేముడనుకొని మ్రొక్కు తుంటార్
దీన జనములు తమ్ముడు !
ఇంతి ఆది కాబాలనంటార్
బాలు రెండరో తమ్ముడు !
అంతో, ఇంతో, చెప్పవాలని
యంతపెద్దది తమ్ముడు !
ఎంత వేడో చెప్పలేరు
ఎవ్వరింకా తమ్ముడు !

అగ్గి ముద్దలు కొన్ని నాళ్లకు
ఆరి పోవా తమ్ముడు !
వట్టిమాటలు కావు మన భూ
మట్టిదేనోయ్ ! తమ్ముడు !
కాకపోతే భూమి త్రవ్వి
లోకి పోయే టప్పుడు
బుస్సు మంటూ పైకివచ్చే
పొంగు లేమిటి తమ్ముడు !

ఆరిపోతే లోపలుండే
అగ్గి ఏమవు తమ్ముడు
ఎక్కడో ఇంకొక్క చోటికి
వెళ్లిపోదా తమ్ముడు !
అక్కడుండే గాలి అన్నిటి
కల జడి పుట్టించురా
ఉష్ణమెచ్చి నప్పుడేగా
తీక్ష్ణ చలనము తమ్ముడు !
గిర్రు గిర్రున తిరుగుతూ
చల్లారు తుంటే తమ్ముడు !
వెన్నెలాఅని ఇంగిలీషున
నామ మిచ్చిరి తమ్ముడు !



ఎన్నొ రకముల వెన్నెలాలివి.
తున్న వోయి తమ్ముడు !
కొన్ని నాళ్లకు కారలై
మనకన్నులకు చూపట్టునోయి !
ఇంతపెద్ద విశ్వమున నలు
సంతె భూమిర తమ్ముడు !
పగలురాత్రి సూర్యుచుట్టు
పరుగులిడురా తమ్ముడు !
వరములిచ్చి కోర్కెదునట్టి
వరదుడేమో తమ్ముడు !
కాకపోతే ఉరికే, పని
లేక పరుగుల తమ్ముడు !
ఒక్కరిద్దరు కారురా వీ
రొరుగు తొమ్మిది మందిరా !
ఒకరికంటే ఒకరుముందని
చకచకా పరుగెత్తురా !
ఏరిలోని వాడెరా, కని
గాడు కూడా తమ్ముడు !
బొంగరమువలె తిరుగుతాడుర
ఉంగరములో తమ్ముడు !
గిర్రి గిర్రిన తిరుగునది, ముస
గాలులేగా తమ్ముడు !
బంధకాలి కొండలు
బంగార మెటులయె తమ్ముడు !
చెట్టు పుట్టలు జంతుజాలము
లెట్లు పుట్టెర తమ్ముడు !
సృష్టి చిత్రము దీనిమర్మము
తెలుసుకోవోయి ! తమ్ముడు !

—

## చదువు ....

ధన సంపదల గూర్చి,
దారిద్ర్యమును బాపి,
ఘనమైన జ్ఞానజ్యోతిని
ప్రజ్వలింపేటి
 చదువే, నిజముగ చదువురా !
 మదివెరిగి నేర్చుకొనరా !
నిరుపేదలను చూసి
కరిగిపోయేగుండె
తరగకుండా నిచ్చె
పరమ పావని విద్య
 అదియె నిజముగ విద్యరా !
 మదివెరిగి నేర్చుకొనరా !

## ఏమిటిది — ?

చదివిన వాడికి గౌరవమెంతో
ఇచ్చి ఊరేగింపుతారు
బ్రతికున్న వారిస్థితిగతులేంటో
బొత్తిగా విచారించ కున్నారు !
 కూడు, గుడ్డ లేక మనుషులు
 మాడి పోతున్నారు
 రాయి, సున్నం కొనుక్కొచ్చి
 మేడలు కట్టిస్తున్నారు !
చదువు, సంధ్య లేక పిల్లలు
చెడిపోతున్నారు
బడులు పెట్టి సంఘం ఎందుకు
బాగు చేయకున్నారు ?

—



## పరుగు భావాలు ....

పూర్వ సంగతి సన్నృత్తి పొడుస్తుంది
మిణుకుమిణుకున జ్యోతింక మెరుస్తుంది
ఆశలీలాగ నను లాగి వేసాయి
ఈశ్వరయ్యా ! నాసంగతెత్తు కోకు.

❋

మతములు మాయలు మన కెందుకురా
 మౌనము దాల్చిన మేల్ రా
సతతము ఆలోచన గలి గుండే
 వెతలుండవురా భాయీ !

❋

జీవిత మందే ఏంటో
జీవించిన. లాభమేంటో
మనిషికి. మనిషికి ఉన్న
పరస్పర సంబంధ మేంటో
 జ్ఞానము కలిగున్న వాళ్లే
 మానవులోయీ !

❋

అసలు పూవులు
 అంటుకొన్నటులు
అందరు ఒకటౌతారు
 ఎండకాలినా
 పండిపోయినా
 ఎవరికి వారౌతారు.

❋

మంచి వాదంటారు..
కాదు కాదంటారు
మంచిచెడ్డలు, నిర్ద
యింపలే కుంటారు
లోకులను కుంటారని
నీకు భయం ఎందుకోయ్
మంచి, చెడ్డల కెల్ల
మనసే సాక్ష్యమునీకు.

*

త్రోవకు అడ్డం వస్తే
తోసేస్తూ పదవోయ్ !
ఎప్పటికైనా గమ్యం
తప్పక చేరాలనుకోవోయ్ !

*

దేశమందున బాధలన్నీ
తొలగి పోవాలి
గుండెమీద చెయ్యివేసి
పండు కోవాలి
పల్లెటూరి బాలురంతా
బడికి పోవాలి
లోక విషయాలన్నీ, వారి
లోనికెక్కాలి.

*

తెలుగున పద్యాలను చదివిన మన
మనసున సంతస మొలకాలి
అందులో ఉండే అర్థం సులువుగ
అందరి మనసున నాటాలి.



కష్ట సుఖాలను అనుభవించరా
కవిత్వ మాపై వ్రాయొచ్చు
వక్ష తెలియని వెర్రిపాటలు ఎ
వక్ష ఆనందిస్తారు !

*

పండి పోయిన ఆకులురాలి
పడిపోతున్నాయి
నేలమీద రాలిపోయి
గాలికి కొట్టుకు పోతున్నాయి
పేరు ప్రతిష్ఠలు ప్రపంచాన, నిల
బెట్టుకు పోవాలను కోండి
ఊరు, పేరు లేని బ్రతుకు, సంఘ
భార మని తెలుసు కోండి !

*

పాపం చేసిన వాళ్లకు
భయ ముంటుందోయి.
భయముంటేనే పాపం
ప్రూవయినట్లోయ్ !
పాపం చేయుట పేల
భయపడనేల ?
భయమూ, గియమూలేక
బ్రతుకుతు ఉండాలి.

*

ఉన్న దానికి గర్వ పడుతున్న తప్పు
ధనము ఇంట్లోన దాచి కూర్చున్న తప్పు
ఉన్న శక్తికి మించ ఆశున్న తప్పు
అన్న సంగతి మరచిపోతున్న తప్పు

—

కొన్న బట్టకు తగుదాకలున్న గొప్ప
ఉన్న దబ్బుకు దానమిస్తున్న గొప్ప
ఉన్న తెలివికి ఉపయోగమున్న గొప్ప
అన్న సంగతి మరచి పోతున్న గొప్ప

—

ఆశలు పెట్టుకు బ్రతుకుతు ఉంటే
బానిసవై పోతావోయి
చేసిన పని శుభ్రముగా చేసి
చేతులు ముడిచి కూర్చోవోయి

చేసిన కష్టం ఫలించలేదని
విచార మెందుకు చేయాలి
సఫలం — విఫలం అవేవికెందుకు
అసలే మరచి పోవాలి.

*

రేపోనేడో లేచిపోయే
ప్రాణమంటే ప్రీతియేలోయ్
విప్పంతా పాకిపోయే
కీర్తికై పోరు—



# విప్లవము —

దరిద్రాన్ని మేం భరించలేమిక
దరిద్రాన్ని మేం సహించలేమిక
సుఖజీవనమున కందరకు యిట
సమాన హక్కుంది.

కారం ఉప్పు కలిపి తినేసి
నీరుపొట్టకు నింపుకు ఉండే
కష్ట మంటలు, కాళ్ళ పీకులు
వళ్ళు గడగడ వణుకుతుంటము

పిల్ల కడుపుకు పాలుపట్టవు
తల్లికి మజ్జిగనీరు దొరకవు
కేవు కేవుమని పిల్లలరిస్తే
కడుపు తరుక్కుని పోతుంది

తధ్యస్తు ఎండుకు ఎన్నాళ్ళింకా
గుడికెళ్లో మే ముండగలం
ఎల్లా పిల్లలు ఐదికి పోదగా
ఇల్లా, పుల్లా లివ్వగలం

భరించరాని దరిద్రమేంటి
భారతదేశంలో,
రాముడంటు, దేముడంటూ
నీమంగా బ్రతికేవాటికి

—

## ప్రయాణం —

ఈ ఇసుక తిన్నెపై
నే నడుస్తున్నాను
అడుగు జాడలు
ఎంత కాలముంటాయో !

ఈ చోటికి నే నెందుకొచ్చానో !
నడచి నడచి కాళ్ళు మడతపడతయ్యి
వేరు వేరుగ చీలి దారులున్నాయి
ఏదారి వెళ్లాలి ? ఏదినా ఊరు ?

—



## కవి హృదయం —

రెండు కాలాల పాటు, ఖ్యాతి
ఉంటా అనిపిస్తుంది—
నా హృదయఘోష వీక్షనలుగురు
వింటే చాలనిపిస్తుంది.

... ... ...

...

ఎక్కువ ఆలోచించొద్దు !
ఏమీ లాభం కనబడదు
ఎలాగొచ్చిందో
ఏమైపోతుందో
పీకేం !
కులాసాగా బ్రతకాలం
కాలం గడుపుకుపోవాలం

... ... ...

ఆకాశాన ఉన్న చుక్కలు
అన్నీ ఒకలా ఎందుకలేవు ?
ఈ చెట్టుకు పూసిన పూవులు
అన్నీ కాయలు ఎందుకురావు ?
మున్నూట అరవైరోజులు మనకు
పున్నమి రాత్రులు ఎందుకురావు ?
అందరు మనుషులు ప్రపంచమందు
అందుకె ఆనందంగా లేరు !

... ... ...

ఏ ప్రొద్దొస్తుందో ఖబురు
ఎవరికి తెలుసు ?
రేపటికో ?
మాపటికో ?
ఇంకానేపటికో ?
ఏ ప్రొద్దొస్తుందో ఖబురు
లే ! లే !
సర్దుకుందాము ! చెలీ !...

... ... ...

దేశాల్ దేశాల్ నుండి మనుషులు
కాశీకి వస్తున్నారు
విశ్వేశ్వరుణ్ణి చూచి
తీర్థం తీసుకు పోతున్నారు
తీర్థం త్రాగితేనే అన్న
సార్థక మవుతుందా అంటా ?
చేసిన పాపం ఎప్పటికైనా
వస్తుంటుంది మనవెంట.

... ... ...

ఊరూ పేరూ లేనివారు
పేరు ప్రతిష్ఠలు గంటారు
పేరు ప్రతిష్ఠలు గన్న ప్రముఖులు
పకీరులై పోతుంటారు
మంచి - చెడ్డ; కొంచెం - గొప్ప;
ఎంచి ఎవరు నిర్ణయించుతారు
వారు వీరు కలిసే-కాలప్ర
వాహంలో పడిపోతారు.



పడమటి దిక్కున సూర్యుడు వెలవెల
బోతూ పరిగెత్తాడు
తూరుపు దిక్కున చంద్రుడు కళకళ
లాడుతు వస్తున్నాడు.
ఇదేంటి అదేంటి అంటూ గిరికె
అధిక ప్రసంగము లాడకుము
విచిత్ర చిత్రాలన్నీ చూస్తూ
నిశ్చింతగ యిటు బ్రతుకుదము.

... ... ...

క్రిందటి యేడి కాలవ గట్టున
ఉండే దొక మర్రిచెట్టు
కాకులు గ్రద్దలు గూళ్ళు కట్టుక
కాపుర ముంటుండేవి.
గాలివానకు కూలింది
వరదకు కొట్టుకు పోయింది
పిట్టలు నాలుగు ఏదోమరియొక
చెట్టుకు చేరాయి.

... ... ...

స్వర్గ మనేదో, నరకమనేదో
చచ్చాం తరవాతుంటే
సంఘం కోసం చేసిందేంటో
చూపమంటు ప్రశ్నంటే
లోకం కోసం వ్రాసిందేంటో
చూపమంటు ప్రశ్నంటే
చూపటానికి నాకేముంది
జీవిత మయిపోతూ ఉంది

... ... ...

గాలి వానలు ఒస్తూఉన్నా
భూకంపాలు వస్తున్నా
ఎండగాడ్పులు విసురుతు ఉన్నా
ముసురు వానలు కురుస్తుఉన్నా

ఇన్ని ఆపందర్భాలున్నా
ఇన్ని ఆటంకాలొస్తున్నా
అనాథాకేం తరుగైందా
జగత్తు సాగక ఆగిందా ?

... ... ... ...

మతములు మాయలు మనకెందుకురా
మౌనము దాల్చినమేల్ రా !
సతతము ఆలోచన గలిగుంటే
వెతలుండవురా భాయీ !

... ... ...

తూరుపు దిక్కున కొండలగుండా
సూర్యుడు కనిపిస్తున్నాడు
ప్రపంచమంతా బంగారంతో
పూత పూసినట్లుంది.

పడమటి దిక్కున చంద్రుడుగారి
పడిపోతున్నాడు
ఎంతవారికైనా టైమై పోయిందంటే
ఇంతేరా అనిపిస్తుంది.

—



# FREE –

*To-Day from college I am free*
*Let me say how it all came to be*
*The village school you know !*
*is always free ;*
*My neighbour taught me*
*English free ;*
*At high school the district*
*board made me free ;*
*Intermediate was due to one*
*Christian missionary ;*
*B. A. at Vizianagram —*
*Lodging, boarding, everything free;*
*To Banaras sent me*
*'Perla zamindarini'*
*The generous B. H. U. made me half - free*

*( In...1939 )*

—

# జండా !

జండాను మరువకోయి !
దీన్ని !
నీ గుండెలో దాచుకోవోయి !
నిండారు ప్రేమతో
నింగిపై ఎగరేసి
వంగి చేతులు మోడ్చి
వందనము చేయుమోయి ॥ జండా ॥

ఏ దేశమేగినా
ఏ వేషమేసినా
ఏ పలుకు పలికినా
ఏ కులుకు కులికినా ॥ జండా ॥

జండాంతరములలో
ఖ్యాతి విఖ్యాతులకు
అంద ఈ జండాయె
ఆగును సోదరుడా !

జండాను మరువకోయి
దీన్ని
నీ గుండెలో దాచుకోవోయి !

—



గడచి పోయిన ఆంధ్ర పౌరుష
గాథలన్నీ తలచుకుంటూ
కదలి రండోయి - పట్టును
వదల కండోయి !

—

ఈ

కాసులపేరు, మెళ్ళో
వేసుకుంటే

నీషోకు మరి కాయలేను

నా పాటల రాణీ
నా మాటల రాణీ

—